మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 15-07-2025 | సంపుటి : 14 | సంచిక :39 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 15-07-2025 | Volume :14 | Issue:39 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ వజ్ర సంకల్పం

- ముఖ్యమంత్రి సభతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం
- కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు లే నల్లగొండ జిల్లాకు నీళ్లు అందిస్తున్నాయి
- రైతు భరోసా పై టిఆర్ఎస్ నాయకులు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు
- కెసిఆర్ కట్టిన కాలేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయింది
- ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు
- పేదల సంక్షేమ ప్రజా ప్రభుత్వం
- 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు,3.10 కోట్ల మందికి ఆహార భద్రత
- ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం
- నియోజకవర్గంలో రూ.34.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- తిరుమలగిరి లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూలై 14 :** పౌరుషాలు చూపించిన నాయకులు ఉన్న నేల నల్లగొండ జిల్లాలోని పోరాటాల పురిటి గడ్డ నుండి రేషన్ కార్డుల పంపిణీ చేసుకోవడం అంటే చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ తిరుమలగిరి మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చి సన్నబియ్యం రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈరోజు యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఒక పర్వదినం అని, పోయిన ఉగాది పండుగ రోజున రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గంలో పంపిణీ చేయగా నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డులను పంపిణీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. 80% జనాలకి కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం చాలా గొప్పది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు అందిస్తుండగా 3.10 కోట్ల మందికి ఆహార భద్రతను అందిస్తూ ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇస్తున్నామంటే ఇది పేదల సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ వజ్ర సంకల్పం అన్నారు. అంతకుముందు నియోజకవర్గంలో రూ.34.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉన్నాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు లే నల్లగొండ జిల్లాకు నీళ్లు అందిస్తున్నాయని కానీ, కెసిఆర్ నాటి ప్రభుత్వం కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలో కూలేశ్వరంగా తయారైందని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు భరోసా ఇవ్వడం లేదని ఇంటింటికి వెళ్లి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదును అందించి బిఆర్ఎస్ నాయకుల చెంప చెల్లుమనిపించింది అన్నారు. పదేళ్లు అధికారం ఇస్తే గోదారి నీళ్లు ఈ ప్రాంతానికి ఎందుకు తీసుకురాలేదని మండిపడ్డారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు అయిన ఇచ్చిందా అని ప్రశ్నించారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వం లక్షలాదిమంది పేదలకు సన్న బియ్యం ఇస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని గత ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను వంచిస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. నేడు మహిళలు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులు సోలార్ పవర్లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నరని ఈ సందర్భంగా సోదరీమణులను అభినందించారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.వరి ధాన్యం ఉత్పత్తి లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. 18 నెలల్లో ఉచిత బస్సు ప్రయాణానికి రూ.6500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నాడు గంజికి కష్టమైన వ్యక్తి ఇవాళ బెంజ్ కార్లో ఎలా తిరుగుతున్నారో చెప్పాలన్నారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మ శాంతిస్తుందని తెలిపారు.రూ. 50 వేల తో తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన సామేలును 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఘనత ఈ ప్రాంత ప్రజలది అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నగా అండగా నిలిచి వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యేకు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానాన్ని గెలుచుకునే విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త కార్యదీక్షులై ముందుకెళ్లాలన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరినట్లుగా తుంగతుర్తి నియోజకవర్గం రూ 200 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ... దేవాదుల నుండి గోదావరి జిల్లాలు తుంగతుర్తి కి తీసుకురావడంలో ముఖ్యమంత్రి సహకరించి ప్రకటించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు ముఖ్యమంత్రికి ఉత్తంకుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే పునాది కాల్వ పనులను పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఎకరానికి భునాది కాలువ నీళ్లు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామన్నారు.అదేవిధంగా కేతిరెడ్డి కాలువను పూర్తిగా పూడిక తీయవలసిన అవసరం ఉందనీ దాని కింద రెండువేల ఎకరాలు ఉన్నాయని త్వరలోనే ఆ పనులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని తెలిపారు.కాలేశ్వరం ప్రాజెక్టు కట్టింది బిఆర్ఎస్ హయాంలోనే కూలింది బిఆర్ఎస్ హయాంలోని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన తర్వాత పోయిన వాన కాలంలో 66.7 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం వండించినట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గానికి తప్పనిసరిగా నీటిపారుదల విషయంలో చెరువులను మరమ్మతు చేపిచ్చి ఈ రైతులను ఆదుకుంటామని మాటిచ్చారు.తుంగతుర్తి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహకారంతో మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లురి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,ఎంపీ లు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేలు యశస్వి రెడ్డి, బిర్ల ఐలయ్య, వేముల వీరేశం, బత్తిని లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మురళి నాయక్, శంకర్ నాయక్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, యాదాద్రి జిల్లా సురేందర్ రెడ్డి,మూడు జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



హైదరాబాద్, జులై 14: తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. కాగా, ఇంతకు ముందు త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ పనిచేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.ఇదిలా ఉండగా, అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. అనంతరం 1990 నుంచి 2000 వరకూ ఉత్తర్ ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకూ జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి సాధించారు. కాగా, తాజాగా తెలంగాణ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

## కాంగ్రెస్ కుట్రలు చేధిస్తాం..

### రైతన్నల కోసం పోరాడుతాం: కేటీఆర్



హైదరాబాద్, జులై 14: కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి కేటీఆర్ . సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ

2 లో

## కవితపై చేసిన వ్యాఖ్యలను సమర్ధించుకున్నా తీన్మార్ మల్లన్న



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు

2 లో

## కవితపై చేసిన వ్యాఖ్యలను సమర్థించుకున్నా తీన్మార్ మల్లన్న

పట్టు ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. ఇవాళ(సోమవారం) శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు తీన్మార్ మల్లన్న.దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

## కాంగ్రెస్ కుట్రలు చేధిస్తాం.. రైతన్నల కోసం పోరాడుతాం: కేటీఆర్

చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వినోద్



**పోచారం జూలై 14 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ తన నివాసంలో కేక్ కట్ చేయించి, శాలువ, పూలమాలతో సన్మానించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వినోద్ మాట్లాడుతూ డాక్టర్ మల్లు రవి రాజకీయ జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకమని వారి అడుగుజాడల్లో అందరూ నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు వెంటనే విడుదల చేయాలి



**హనుమకొండ జూలై 14 నమస్తే హైదరాబాద్** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న గీతా కార్మికుల%ఎ% ఎక్స్‌గ్రేషియాలు వెంటనే విడుదల చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు బాధిత కుటుంబాలతో కలిసి మెమొరండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల రాష్ట్రంలో పెండింగ్ ఎక్స్‌గ్రేషియోలు 12 కోట్ల 90 లక్షల రూపాయలను వెంటనే విడుదల చేసి చనిపోయిన బాధితుల కుటుంబాలను, వికలాంగులైన వారి కుటుంబాలను తక్షణం ఆదుకోవాలని, తక్షణమే సేఫ్టీ మోకులు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం జూలై 14వ తేదీన లష్కర్ గుడాలో ఇచ్చిన హామీ ఇచ్చి సంవత్సరం దాటిన ఎక్స్‌గ్రేషియో డబ్బులు విడుదల చేయని వైనాన్ని నిరసిస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయందు ముందు ఎక్స్‌గ్రేషియో బాధితులతొ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అనంతరం కలెక్టరేట్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సురేందర్ గౌడ్ సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోడడం రాజేందర్ గౌడ్, కోతి సాంబరాజు గౌడ్, సారా వెంకటేష్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, చిర్రా నర్సింగ్ గౌడ్ , బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇల్లు కట్టించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ఇంద్రమ్మ ఇళ్ల పథకానికి భూమి పూజ చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్

**ఘట్కేసర్ జూలై 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనటువంటి వారి భూమి పూజకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, వి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల యాదవ్, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ విచ్చేసి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ప్రతి పేదవాడు కల, ఇల్లు కట్టుకోవడం నిజం చేయడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖలకు చెందిన



ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో, సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తిరుమలగిరి కి వస్తున్న సందర్భంగా, దేవరుప్పుల మండల వ్యాప్తంగా భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయలుదేరారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో చరిత్రగా నిలిచిన నూతన రేషన్ కార్డు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం ప్రజలు చాలా సంతోషపడుతున్నారని అన్నారు, గత ప్రభుత్వంలో ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేద ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అవి ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలను ప్రతి ఒక్కరు గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మాజీ ఎంపిటిసి జాకీర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి రమేష్, ధర్మ గడ్డ తండా గ్రామ పార్టీఅధ్యక్షుడు యాదగిరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ స్వాత్విక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల నూతన కమిటీలు ఎన్నిక

**స్టేషన్ఘన్పూర్ (నమస్తే హైదరాబాద్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులునారాచంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు , అరవింద్ కుమార్ గౌడ్ , టీటీడీ మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి నాయకత్వంలో సోమవారం 14- 07- 2025 రోజు నా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పుట్ట రజనీకాంత్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ ఎన్నిక జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్చన పెళ్లి విద్యాసాగర్ రావు మరియు టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్ పాల్గొని ఎన్నికలు సజావుగా నిర్వహించారు ఈ సమావేశానికి ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు హాజరై మండల పార్టీ పూర్తి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

1, స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులుగా మాదిరెడ్డి ధర్మారెడ్డి, గుర్రం రవి

2, ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులుగా మేకల రమేష్ యాదవ్, కొట్టే దామోదర్

3, చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులుగా.



ఆరూరి రాజయ్య, తోకల రామ్ రెడ్డి.

4, జఫర్గడ్ మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిగా కాసర్ల ఏలియా, నీలం సారంగం గారిని కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలకోట రమేష్,గడ్డం యాదగిరి, బిక్షపతి, అశోక్ గౌడ్, వీరస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కు పిలుపునిచ్చిన పల్ల సుందర్ రాంరెడ్డి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం మాదాపురం ఎంపిటిసి పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సందర్భంగా సోమవారం ముఖ్యఅతిథిగా జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం ఎందుకు ఇవ్వలేదని అన్నారు. దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు, రైతు భరోసా ఇస్తామని ఎందుకు ఇవ్వలేదనీ కౌలు రైతుకు కూడా రైతు భరోసా ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీని నిలదీశారు, ఒక్క సంవత్సరంలోపు 2 లక్షల ఉ ద్యోగాలు భర్తీ చేస్తామని ఎందుకు ఇవ్వలేదని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని పల్ల సుందర్ రాంరెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడి ఎంపీటీసీ ని గెలిపించుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మాదాపురం ఎంపిటిసి పరిధి ఇన్చార్జ్ జోగు సోమ నరసయ్య, మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, కూతాటి నరసింహులు, వంగ అర్జున్, అనంతోజు కృష్ణమూర్తి, సుడిగేలా హనుమంతు, ధరావతు రాంసింగ్ నాయక్, గండిపల్లి యాకయ్య, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మారక ద్రవ్యాలపై అవగాహన

**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్ నగర్ లో ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ జి శ్రీనివాస్ అధ్యక్షతన మారకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి విద్యార్థి కౌన్సిలర్ గా నియమితులైన శ్రీ వై రామమూర్తి విద్యార్థులకు మారకద్రవ్యాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వలన ఎలాంటి దుష్పరిణామాలు కు లోన్ అవుతారో వీడియో క్లిప్పింగ్ ద్వారా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బ్రహ్మచారి శ్రీనివాస్ రెడ్డి నరసింహారావు నరసింహ రాజు నాగుల్ మీరా శోభారాణి ఉపేంద్ర జ్యోతి రవిబాబు గ్రంథపాలకులు శ్రీకాంత్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన. ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**స్టేషన్ఘన్పూర్ జూలై 14 నమస్తే హైదరాబాద్** చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మండలంలోని 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 20లక్షల 02వేల 320రూపాయల విలువగల చెక్కులను అలాగే 27మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 34వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 47మంది లబ్ధిదారులకు 28లక్షల 36వేల 320రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క చిల్పూర్ మండలంలోనే ఇప్పటివరకు 288మంది లబ్ధిదారులకు సుమారు 2కోట్ల 88లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలోనే చిల్పూర్ మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ నూతన బ్రాంచ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడివో కార్యాలయాలను నిర్మించుకోబుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 14(నమస్తే హైదమంగళవారం**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం (15.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘట్కేసర్ టౌన్ అన్నయ్య. ఉదయం11.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్ విలేజ్.

పోచారం మున్సిపల్ పరిధిలో మంగళవారం(15.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఏవి కన్స్ట్రక్షన్స్, అగాపే అనాధ శరణాలయం, మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ ఏ1 టు ఏ 23, ఏ 36 టు ఏ 50, సి4 టు సి10, పల్లవి మోడల్ స్కూల్, డి 1 ఫేస్ 2 . విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# తీగల దయాకర్ గౌడ్ తండ్రిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):** దేవరుప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ వారి తండ్రి హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్ లో అనారోగ్యంతో ఉన్నాడని సోమవారం సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,హాస్పిటల్ కి వెళ్లి వారు ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డాక్టర్లను కోరారు.

# కొండపర్తి నుండి కొత్తపల్లి వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు పనుల నిర్లక్ష్యంపై కలెక్టర్కు లేక



**హనుమకొండ జూలై 14 హైదరాబాద్** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం కొండపర్తి గ్రామం నందు సుమారు 3700 మంది జనాభా వరకు నివసిస్తున్నారని నిత్యం కొండపర్తి గ్రామం నుండి స్కూల్స్ హాస్పిటల్స్ కు వృత్తిరీత్యా తమ వ్యక్తిగత పనులకు సుమారు వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం సాగిస్తున్నారు కావున కొండపర్తి నుండి కొత్తపల్లి వరకు గత రెండు సంవత్సరాలుగా %= �ơ దీ% రోడ్డు పనులు నిర్లక్ష్యం జరుగుతుందని కావున ఇట్టి దారిలో ప్రయాణిస్తున్న వారికి ప్రయాణం సౌకర్యవంతంగా లేదని పైపెచ్చు రోడ్డు ప్రమాదాలు మరియు కాలుష్యం ద్వారా సంక్రమించే ఇబ్బందుల వల్ల ప్రజలు తరచుగా అనారోగ్యం పాలవుతున్నారు. కావున ఇట్టి కాంట్రాక్టర్ను మందలించి తగు చర్యలు తీసుకొని ఇట్టి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి కొండపర్తి గ్రామానికి మాకు ఉపశమనం కలిగించాల గలరు కార్యక్రమంలో కోట కిరణ్ బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కోట శ్రీనివాస్ రావు కి సాగంటి మంజుల చిత్ర నివాళి





**హనుమకొండ జులై 14 నమస్తే ™Õ<Š u²<Ž** హనుమకొండ గోపాలపురానికి చేందిన ప్రముఖ ఆర్టిస్ట్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సాగంటి మంజుల ఇటీవల స్వర్గస్తులైన సినిమా రంగ ప్రముఖ విలక్షణ నటుడు కోట శ్రీనివాస రావు కి తన చిత్రం తో నివాళి అర్పించారు. అలాంటి నటుణ్ణి కోల్పోవడం సినిమా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. ఎక్కడున్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# పి ఎన్ టి కాలనీలో అండర్ గ్రౌండ్ బోర్, మంచినీటి నీటి సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ జూలై 14 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ పి ఎన్ టి కాలనీ వాసులు బోర్ మంచినీటి సమస్య అధికంగా ఉందని తెలియజేయడంతో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సోమవారం బోరు మరమ్మతు చేయించి, నీటి వసతిని కల్పించారు. స్వంత డబ్బులతో గత కొన్ని సంవత్సరాల నుండి నీటి బోరు మరమ్మత్తు చేసి త్రాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. బోరు, మంచినీటి సమస్యను పరిష్కరించిన ఉప్పల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పాటేల్ కు నిరంతర ప్రజాసేవ స్ఫూర్తికి కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేశారు. మీరు చేసిన సహాయం వల్ల బోర్ నీటి సమస్య నుంచి ఉపశమనం కలిగిందని ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ, మీ సేవలు ఎప్పటికీ కొనసాగాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్, చింతల బాబు, అఖిల్, అస్లాం,రాఘువ, నవీన్, సమీర్, జశ్వంత్, గోపి, వాసు, శ్రీను, శివ, సుమిత్, సాయి పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు సరికాదు


## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్



**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్):** నిరు పేదల కోసం నిత్యం తప్పించే మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ హెచ్చరించారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబుపై పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మం థని ప్రజలు ఆదరించడం వల్లనే శ్రీధర్ బాబు ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్యే, విప్ పని చేశారని, రాష్ట్ర ప్రభుత్వంలో కీల కంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. శ్రీధర్ బాబు ప్రతి గ్రామంలో ప్రజలకు సేవ చేయడంతో పాటు వారికి ఏ సమస్య వచ్చినా వెంట నిల బడుతున్నాడన్నారు. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్న ఆయనపై కేసు నమోదు చేయాలన్న పుట్ట మధుపై ప్రభుత్వం కట్టే చర్యలు తీసుకోవాలని గడ్డం రవికుమార్ డిమాండ్ చేశారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ 18వ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ డివిజన్ భరత్ నగర్లో లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని తల్లి దేవికి ప్రార్థించానని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.ఈ వేడుకలో బీజేపీ నాయకులు శాగ రవీందర్, కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, రామ్‌రెడ్డి, తాళ్ల మంగ గౌడ్, బాబా, జానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బీఆర్ఎస్ కు మరో భారీ షాక్



కాంగ్రెస్ పార్టీ లో చేరినవారి లో గట్టు ఇందిరా గారు (మాజీ వార్డ్ మెంబర్) తో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ ఏ. బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ,రఫీక్,లూకాస్,వలపు శ్రీకాంత్ యాదవ్,అనిత సత్తి రెడ్డి,బాబు రావు,బుల్లెట్ అశోక్,కృష్ణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ాకాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు

ఉప్పల్ నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు

**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరో భారీ షాక్ తగిలింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

-ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే కాంగ్రెస్ లోకి చేరికలు: పరమేశ్వర్ రెడ్డి

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలతోనే కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు .

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.


## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రాజు



**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా జి రాజు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన జి. ఆంజనేయులు సికింద్రాబాద్ సర్కిల్ -29కి బదిలీ అయ్యారు. మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న జి.రాజును ఉప్పల్ కు అధికారులు బదిలీ చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రాజు గతంలో వరంగల్, గద్వాల్, సికింద్రాబాద్ ప్రాంతాలలో దీర్ఘ కాలికంగా దీర్ఘకాలికంగా పనిచేసిన అనుభవం ఉంది. మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నాలుగు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగం, పారిశుద్ధ్య విభాగం ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా కానీ తన 9154899636 ఫోన్ నెంబర్ లో సంప్రదించి సమస్యలను వివరించాలని సూచించారు.

# రామాంతపూర్ బాగాయత్ సత్యనగర్ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.37 లక్షల నిధులు మంజూరు

-కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ బాగాయత్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈపటికె భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ సత్యనగర్ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బుల్లెట్ అశోక్,సత్తి రెడ్డి,రవీందర్ రెడ్డి, వెంకట్రావు, శివ, విద్యావాన్, కృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్, నాయక్, అశోక్, ప్రసాద్, రాజు, భాస్కర్, నరేష్, సాయిలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్స్ పై ప్రత్యేక ఫోకస్: కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

-వర్షాకాల ముందస్తు సీసీ రోడ్స్ పై ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):**సిసి రోడ్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను రోడ్ సేఫ్టీ డ్రైవ్ ద్వారా అరికట్టొచ్చని పేర్కొన్నారు.జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ నగర్ లో రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్ల మరమ్మత్తును సకాలంలో పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఈ ఈ హరిరాల్ నాయక్ , ఏ. ఈ. రాజ్ కుమార్ , కొంద్ర హనుమంతు,సత్యపాల్ రెడ్డి,గణేష్,శేఖర్,సత్తార్, అంజిరెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి, పద్మావతి కాలనీ అధ్యక్షుడు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రంగుల శేఖర్ పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు ఆడేపు రమేష్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన యువకులు

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి





**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ డివిజన్ శాంతినగర్ లో బిజెపి నాయకులు ఆడెపు రమేష్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు బిజెపిలో చేరారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణింద్ర అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మోడీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన వీడియో ప్రదర్శిస్తూ ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తూ ప్రదర్శించడం జరిగింది. అనంతరం యువకులను శిల్పా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, ఈగ లక్ష్మీనారాయణ లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచే విధంగా ఇంకా ముందు ముందు యువకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతారని అలాగే ఉప్పల్ బిజెపి ఎల్లవేళలా ప్రజలకి అండగా నిలుస్తుందని ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తారని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ఉప్పల్ డివిజన్ మరింత బలోపేతంగా చేస్తామని అన్నారు. ఉప్పల్ గడ్డ బిజెపి అడ్డగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్ , నామ శ్రవణ్ కుమార్, కోశాధికారి దువ్వల రమేష్, సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, శ్రీధర్ గుప్తా, అంజి రెడ్డి, మద్దెల పద్మ, విజయ్, వినోద్, జయరాం, వెంకట్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు లవకుశ కుమార్ చరణ్ తేజ్ సూరజ్ కుమార్ సునీల్ అనిల్ కృష్ణ ఉమేష్ బబ్లు రామానుజన్ జనార్ధన్ రాము సందీప్ కిషన్ కుమార్ శీను పవన్ కుమార్ స్వామి నితిన్ కుమార్ యాదవ్ విజయ్ సూరజ్ సాయి మొదలగు వారు పార్టీలో చేరడం జరిగింది..

## చాడ సరిత రెడ్డి గారికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



**వేలేరు (నమస్తే హైదరాబాద్):** వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి అనారోగ్యంతో మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సంధర్బంగా వారు సరిత గారి పార్థివ దేహం పై బీ ఆర్ ఎస్ పార్టీ జెండా కప్పి,అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్ , వొడితల సతీష్ కుమార్ , మాజీ హన్మకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ , బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , డీసీసీబీ డైరెక్టర్ గుండ్రేడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు జిల్లా, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బింగి రాజయ్యకు ఘనంగా నివాళులర్పించిన బన్నాల





**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు బింగి రాజయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పూలమాలతో నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు . కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోకుండా జగన్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, కోల రవికుమార్ గౌడ్, రామాంజనేయులు,ముద్దం శ్రీనివాస్ యాదవ్, పార్నంది నర్సింగ్ రావు, రామచందర్, బాలకృష్ణ గౌడ్, గణేష్ ,బాలు, శ్యామ్, బంటి గౌడ్, బిరపగడ్డ బాలు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ యూనిసెక్స్ సెలూన్ ను లాంచనంగా ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**ఉప్పల్, జూలై 14 ( నమస్తే హైదరాబాద్ ):**చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీ ప్రధాన రహదారిలో మహమ్మద్ జావిద్ ఏర్పాటుచేసిన స్టార్ యూనిసెక్స్ సలూన్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ మహమ్మద్ జావిద్ బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన స్టార్ యుని సెక్స్ సెలూన్ నాలుగో బ్రాంచ్ కి అభినందనలు తెలుపుతూ వారు స్టార్ ఫుట్వేర్, స్టార్ ఫిట్నెస్ జిమ్ లో కూడా ఏర్పాటు చేసుకుంటూ అంచలంచెలుగా ఎదుగుతున్నారని దీనితో పాటు వారి సంపాదన నుండి స్టార్ ఫౌండేషన్ పేరుతో పేద ప్రజలకి, అనాధ పిల్లలకి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారిని అభినందిస్తున్నానని తెలుపుతూ వారికి ఆ భగవంతుడు ఇంకా అభివృద్ధి చెందే విధంగా ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, ఫరూక్,శ్యామ్, బంటి గౌడ్, బిరపగడ్డ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

భగత్ సింగ్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

బోడుప్పల్ రాచెరువు నాలాను రక్షించండి

-సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి సర్వేనెంబర్ 48, లో గత 20 సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగినది. గత 10 సంవత్సరాల నుంచి ఈ కాలనీలో కరెంట్ కనెక్షన్ మరియు వాటర్ కనెక్షను మరియు ఇతర మౌలిక వసతుల్లో కల్పించడం జరిగినది. ఇప్పుడు కొంతమంది ఈ భూమిపై మాకు సంబంధించిందని కొందరు వ్యక్తులు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారిపై కరెంట్ కనెక్షన్లు రద్దు చేయాలని మరియు నీటి సరఫరా నిలిపేయాలని అధికారులకు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ పేద ప్రజల నివసిస్తున్న వారికి ఎలాంటి ఆవంతరాలు జరగకుండా మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. మరియు బోడుప్పల్ రాచెరువు నాలాని కబ్జా గురి అవుతుంది ఇందిరమ్మ ఇంటి పథకం కింద మంజూరు అయిన ఇంటిని నాలాని కబ్జా చేసుకుంటూ నిర్మిస్తున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని నాలాను ఈ కబ్జా నుంచి రక్షించాలని మరియు జంట కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, కె ప్రమీల, మహాలక్ష్మి, బాపిరాజు, జి నాగరాజు, భూతం ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, అండాలు, రాజమ్మ, మహిపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘము రైతులతరపున పెద్దవడుగూరుమండలతహశీల్దార్ కీ వినతిపత్రము అందించడముజరిగింది.ఈ సంధర్భంగా జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ రైతులు పంటలకు సాగు చేయడానికి రైతులు దగ్గర నగదు లేక విత్తనాలు ఎరువులు మైక్రో ఫైనాన్స్ ల దగ్గర అధికవడ్డీలకు అప్పులుచేసి సాగు ఖర్చులు,ఒక ప్రక్క పిల్లల చదువులు, ఒకప్రక్క అనారోగ్యసమస్యలతో రైతులపరిస్థితి దుర్భరంగా ఉన్నది, ప్రతి సంవత్సరం సంవత్సరం అప్పులు చేసి సాగు చేస్తున్న ప్రకృతి వైపరీత్యాల వలన చీడపీడల వలన పంటలు సరిగా పండక అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రతియేటా అప్పులు పెరిగిపోతున్నాయి తప్పా పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు ప్రభుత్వాలు కరువు మండలాలుగా ప్రకటించినా కేంద్ర రాష్ట ప్రభుత్వాల నుంచి ఎటువంటి కరువు సహాయక చర్యలు అందించడం లేదు పంటలు నష్టపోతే పంటల బీమా అనేది దరిదాపుల్లోనే కనబడడం లేదు పంట నష్టపరిహారం ప్రకటనలు తప్ప రైతులకు అందడం లేదు కావున ప్రభుత్వం కనీసం ఉచిత పంటల బీమా విధానాన్ని ప్రవేశపెట్టాలి,వేరుశనగహెక్టారుపంటకు 1600రూ''పత్తిహెక్టారుకు 1600రూ'' దానిమ్మ,హెక్టారుకు, 9375రూ''చీని 6875రూ'' టమోటహెక్టారుకు 4000రూ'' అరటిహెక్టారుకు7500రూ'' తోపాటు వాతావరణ పంటల బీమాను ప్రీమియాన్ని మరియు ప్రభుత్వమే భరించాలి గడువును జూలై నెల అఖరువరకు పోడగించా లి, మరియు ఫసల్ పంటల బీమాలో కంది, జొన్న, మొక్కజొన్న ,ఆముదం, ఎండుమిరప ,తదితర పంటలకు ఈనెల 31 లోపు చెల్లించాలని సూచించారు. ఆగడువును కూడా ఆగస్టు 15 వరకు పొడిగించాలి ఆ పంటల భీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే రైతుల తరఫున చెల్లించాలని ప్రీమియాన్ని ప్రభుత్వ రంగ సంస్థలకే చెల్లించాలి, పంట నష్టపోతే నష్టపోయిన 15 రోజుల్లోనే పంట నష్టపరిహారం, పంటలు బీమా పరిహారాన్ని అందించాలి, రైతులకు పూర్తిగా ఉపశమనం కలగాలంటే ఒకేసారి రైతుల తీసుకున్న పంట రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాంఅని తెలియజేసారు.ఈ కార్యక్రమములో సీపీఐ సీనియర్ నాయకులు , నారాయణ, సీపీఐవడుగూరు కార్యదర్శి రంగనాయకులు, ఏఐటీయుసినాయకులుఉశేన్ పీరా,రైతుసంఘమునాయకులు సుధాకరగౌడు, నాగేంద్ర, రఘురామయ్య, శ్రీనివాసరెడ్డి,నారాయణస్వామి,మల్లికార్జునయ్య,ఓంనారాయణ,అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి.. సమస్యలు చెప్పుకున్న రైతులు!



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉండే ఆయన తన పర్యటనలో కాసేపు రైతులు, కూలీలతో ముచ్చటించారు. కాన్వాయ్ దిగి పంట పొలాల్లోకి వెళ్లారు. సాగు చేస్తున్న పెసర పంటను సందర్శించి, రైతులతో మాట్లాడారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి నాటు కూలీలను కలసి, వారి జీవన స్థితిగతులపై ఆరాతీశారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు రోజువారీ వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పంట స్థితిగతుల పరిశీలనతో పాటు పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ఇక స్వయంగా మంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడటంతో కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థుల పట్ల దేవుడు లోకేష్ అన్న అమృత్ రావు




**నమస్తే హైదరాబాద్ :** పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పాలిట దేవుడుగా మారిన మంత్రి లోకేష్ అన్న టీఎన్ఎస్ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు.

పెండింగ్ ఫీజు రీఎంబరెంట్ విడుదల చేసినందుకు తెలుగువిద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చిత్ర పటలకి పాలాభిషేకం చేసి విద్యర్థులు అందరూ ఉత్యహ్యంతో థాంక్యూ లోకేష్ అన్న అని హర్ష్యం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు మాట్లాడుతు జగన్ పెట్టిన పెండింగ్ బకాయిలు సైతం మంత్రి నారా లోకేష్ అన్న రిలీజ్ చెయ్యడంతో విద్యార్థులపై ఎంత ప్రేమవుందో రాష్ట్ర విద్యర్థులందరు గమనించలిసిన విషయం అని తెలియజేసారు.

ఇప్పటికే రూ. ప్రభుత్వం1388 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసింది. త్వరలోనే మూడో విడతలో మరో రూ. 400 కోట్లు విడుదల చేయటానికి సన్నాహాలు సిద్ధం చేసారు అని తెలియజేసారు.

వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన పదిలక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు.

విద్యార్థులను ఫీజు కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కాలేజీలకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది అని తెలియజేసారు.

యువతకు మెరుగైన ఉపాధి

అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయాలను ఒకే చట్టం కిందకి తీసుకువస్తున్నారు అన్నారు.

విదేశీ ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్కిల్ ఇంటర్నేషనల్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు అని తెలియజేసారు.

రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతం కోసం అనేక పేరుగాంచిన విశ్వవిద్యాలయాలు, శాస్త్ర సాంకేతిక రంగాలలో సాంకేతిక శిక్షణా సంస్థలు రాష్ట్రంలో అడుగుపెడుతున్నాయి అన్నారు.

విద్యర్థుల పాలిట మేనమామ అంటూ తప్పుడు కూతలు కూసి రాష్ట్రంలో విద్యర్థులని నట్టింటా ముంచిన వ్యక్తి 2019 నుంచి 2024 దాకా విద్యర్థుల యువత పాలిట యామకింకారుడిగా ఉంటూ విద్యర్థి, యువత మత్తుపదర్ధలకు బానిసలాగా తయారు చెయ్యాలనుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అయితే రాష్ట్ర ప్రయోజలా కోసం ఇతర దేశలు వెళ్లిమరి ఎంతో కష్టపడి సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకోనివచ్చి 20లక్షలకు పైగా ఉద్యోగాలు ప్రత్యేక్షంగా గాని, పరోక్షంగా గాని 40లక్షల కుటుంబానికి ఈ 5 సంవత్సరంల కాలంలో ఉపాధి కలిగించే బాధ్యత మంత్రి లోకేష్ అన్న మరియు కూటమి ప్రభుత్వం తీసుకుంటాది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర తెలుగువిద్యర్థి మాజి ఉపాధ్యక్షులు ఘట్టమనేని ఉమా, రాష్ట్ర తెలుగువిద్యార్థి నాయకులు షేక్ జనత్, ఎన్నారై కాలేజీ తెలుగువిద్యర్థి అధ్యక్షులు పరిశ యువ గణేష్ జె కే సి కాలేజీ తెలుగువిద్యార్థి నాయకులు విజయ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు దాసు, మరియు తెలుగువిద్యార్థి నాయకులు మహీంద్రా,అర్జున్, మోహిత్,దేవాన్ష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## ట్రై సైకిళ్లు పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న వేటపాలెం దివ్యాంగుల భవిత కేంద్రం నందు ఇద్దరు చిన్నారులకు ట్రై సైకిళ్లు మరియు వీల్ చైర్స్ మండల విద్యాశాఖ అధికారులు జేబీ సుబ్బయ్య ఐ పురుషోత్తములు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల (వికలాంగుల) సౌకర్యార్థం ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని రూపొందించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగా భవిత కేంద్రం ద్వారా ట్రై సైకిళ్లు వంటి సహాయక సాధనాలు పంపిణీ చేస్తారు. శారీరకంగా వైకల్యంతో ఉన్న వ్యక్తులకు స్వయంగా వెళ్లేందుకు జీవన నైపుణ్యం పెరిగేందుకు ట్రై సైకిళ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్టీలు ఆర్ శ్రీధర్, ఎస్ ధనలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చిలుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తుగా అరెస్టు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసినారు.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి పర్యటన సందర్భంగా చిలుకూరు మండల పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందుస్తుగా అక్రమ అరెస్టులు చేసి చిలుకూరు మండల స్టేషన్ కు తరలించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జానకి రామాచారి తీవ్రంగా ఖండించాడు.
ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీపై కక్ష పూరకంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడుతుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామాచారి ,మాజీ సర్పంచ్ తాలూరి శ్రీను ,జడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమియా , కాశయ్య, చిలుకూరు మాజీ ఎంపిటిసి బెల్లంకొండ నాగయ్య ,చిలుకూరు మండలం మైనార్టీ సేల్ అధ్యక్షుడు ఎస్ కె. జానీ పాషా, కార్యదర్శి మీరా,అల్లి ఉపేందర్ ,సిద్దల పిచ్చయ్య, మరీదు సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కత్రం నిర్మల మృతి బాధాకరం నివాళులర్పించిన ఎర్నేని



**నమస్తే హైదరాబాద్ :** కత్రం నిర్మల మృతి బాధాకరమని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కత్రం నారాయణరెడ్డి కోదాడ పబ్లిక్ క్లబ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి పబ్లిక్ క్లబ్ ను అభివృద్ధి చేయటంలో కృషి చేశారని కొనియాడారు. నారాయణరెడ్డి భార్య కత్రం నిర్మల మృతి చెందడం పట్ల ఎర్నేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట కొనతం శ్రీనివాస్ రెడ్డి, సుంకరి నాగయ్య, రావెల్ల కృష్ణారావు ఉన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూలై 29న దీనిపై తీర్పు వెలువరించనుంది. మనీ లాండరింగ్‌కు ఇదొక 'క్లాసికల్ ఎగ్జాంపుల్' అంటూ ఈడీ ఇంతకుముందు పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనేతలు రూ.2,000 కోట్ల మేరకు నేరపూరిత కుట్ర, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది. యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ వివాదానికి కీలకంగా ఉంది. ఇందులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి సంయుక్తంగా 76 శాతం వాటా ఉంది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను అక్రమంగా యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాడుకుందని ఈడీ ప్రధాన ఆరోపణగా ఉంది.ఈడీ ఫిర్యాదులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ దివంగత నేతలు మోతీలాల్ ఓరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌తోపాటు శ్యామ్ పిట్రోడా, సుమన్ దూబే, యంగ్ ఇండియా కంపెనీ తదితరుల పేర్లు ఉన్నాయి. రూ.90 కోట్ల రుణం పేరుతో రూ.2,000 కోట్ల విలువచేసే ఏజేఎల్ ఆస్తులను యంగ్ ఇండియాకు మళ్లించుకున్నారని ఈడీ చెబుతోంది. ఈడీ ఛార్జిషీటులో సునీల్ భండారి, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేటు లిమిటెడ్ పేర్లు కూడా ఉన్నాయి.



# రక్తదానం తో ప్రాణాన్ని కాపాడిన-జనచైతన్య ట్రస్ట్

**నమస్తే హైదరాబాద్ :** హుజూర్ నగర్ లో చంద్రు నాయక్ అనే పేషెంట్ కి రక్తం తక్కువగా ఉండడంతో అత్యవసరంగా కావాలి అని జనచైతన్య ట్రస్ట్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు బ్లడ్ డోనర్ తో మాట్లాడి హాస్పిటల్ వద్దకు పంపించి,రక్తదానం చేపించడం జరిగింది.ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని అని రక్తాన్ని సృష్టించలేనిదని రక్తం దానం మాత్రమే చేయగలం అని రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు రక్తదానం చేయడం పట్ల అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతాం అన్నారు.ఈ కార్యక్రమం లో జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారా సాయి,ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మరియు ట్రస్ట్ సభ్యులు రమేష్,జయంత్, కాశీ విశ్వనాథ్,కే సాయి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ వలన చిరు వ్యాపారికి 63,996 రూపాయలు విద్యుత్ బిల్లు

నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో గోల్డెన్ బేకరీ షాపు యజమాని కి రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలలు క్రితం విద్యుత్ ప్రీపైడ్ స్మార్ట్ మీటర్ బిగించడం జరిగింది.
అయితే అప్పుటి నుండి విద్యుత్ బిల్లు అధికంగా రావడం జరుగుతుంది.
ప్రస్తుతం విద్యుత్ బిల్లు 63,996 రూపాయలు వచ్చింది, దీని కారణంగా షాపు యజమాని ఇంత బిల్లు ఎలా చెల్లించగలను ఆవేదన చెందుతున్నారు.
ఈ విషయం తెలుసుకున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మండల కార్యదర్శి ఎం.రాజేష్,రాజయ్య పేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యాపార సంస్థలు కు అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ సంస్థ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారని, దాని కారణంగా వేల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయని తెలిపారు,ఈ విద్యుత్ బిల్లులు చెల్లించ లేక చిరు వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే అవి తొలగించి పగలుకొట్టండని తెలిపారని గుర్తు చేశారు, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత వారు అదే పని చేస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.కృటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదమూడు నెలలు కాలంలో రాష్ట్ర ప్రజలపై వివిధ కారణాల




తో పంతొమ్మిది వేల రూపాయలు విద్యుత్ భారాలు మోపారని తెలిపారు. . కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ బిగించే ప్రక్రియ నిలుపుదల చేయాలని, అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ సంస్థ తో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో నాయకులు కోడా కాశీరావు, ఎం.బైరాగిరాజు, ఎం.బాపూజీ, ఎం.జాన్,వై.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ చేసే వాళ్లకు శుభవార్త అడ్మిషన్ల గడువు పొడిగింపు

**నమస్తే హైదరాబాద్ :** ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం.
ఎలాంటి విద్యార్హత లేకున్నా పది రాసుకునే అవకాశం.
లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్
అడ్మిషన్లకు చివరి తేదీ జులై 31
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో లక్ష డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతల సతీష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జులై 31వరకు మాత్రమే ఉన్నదని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు ఎలాంటి విద్యార్హత లేకున్న పది రాసుకునే అవకాశం కలదు ,పది పాస్ అయిన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పారు. ఈ అవకాశం మళ్లీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు ఇంటర్లో గ్రూపులు ఎంపీసీ బై పిసి, హెచి ఈసి, సి ఇసి ,సైన్స్ మరియు ఆర్ట్ ఇంగ్లీషు, మరియు తెలుగు మీడియాలలో అడ్మిషన్లు పొందవచ్చు అని పదవ తరగతికి రాయడం చదవడం వచ్చి 14 సంవత్సరాలు నిండిన వారు పదో తరగతి పూర్తి చేసే అవకాశం కలదు అని అన్నారు. పది పాస్ అయిన వారు ఇంటర్ కేవలం ఒకే సంవత్సరం పూర్తి చేసుకున్న అవకాశం కలదు అని అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9542 10 7771, 7981 528312

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది-ఎంఈఓ. సలీం షరీఫ్

**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ బాలికల పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది అని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీమ్ షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, మాజీ వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్, దాతలు పిడతల శంకర్, పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలడుగు వరమ్మ ,మండల విద్యాధికారిని దాతలను సాలువలతో పూల బకేలతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని అలాగే ప్రభుత్వం కల్పిస్తున కంప్యూటర్ విద్య, ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, లాంటి అవకాశాలను కల్పిస్తున్నారని దీనిని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ, మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో ఎంఈఓ గారి సహకారం ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని



తెలిపారు. దాతలు పిడతల శంకర్, దండాల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు డైరీలు, బెడ్లులు, ఐడి కార్డులు, అందజేశారు. అలాగే మాజీ వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ పాఠశాలకు మైక్ సౌండ్, సిస్టం ని, కుర్చీలు, అందజేశారని కోదాడ గ్రామానికి చెందిన పిడతల శ్రీను పాఠశాలకు టేబుల్ కుర్చీలు, అందించి.నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గంగాభవాని, ఎం స్వరూప, వి కవిత ,బి సుజాత, కే. పరంజ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే డెంగ్యూ వ్యాక్సిన్ వచ్చేస్తోంది..! తుది దశకు చేరిన క్లినికల్ ట్రయల్

డెంగిఆల్ పేరుతో యూఎస్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (%చీ×ు%) సహకారంతో పనాసియా బయోటెక్ అభివృద్ధి చేసిన టెట్రావాలెంట్ డెంగ్యూ వ్యాక్సిన్ త్వరలోనే అదుబాటులోకి రానుంది. ఇది నాలుగు డెంగ్యూ వైరస్ సెరోటైప్‌ల నుండి రక్షించడానికి రూపొందించిన లైవ్-అటెన్యూయేటెడ్ టీకా. ఈ టీకా ప్రస్తుతం భారతదేశంలో మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో ఉంది. దీనిని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. %×జవీ=% శాస్త్రవేత్తల ప్రకారం.. స్వదేశీ వన్-షాట్ పనాసియా బయోటెక్ అభివృద్ధి చేసిన డెంగ్యూ వ్యాక్సిన్ డెంగిఆల్.. ఫేజ్ 3 క్లినికల్ ట్రయల్‌లో అక్టోబర్ నాటికి భారతదేశంలోని 20 కేంద్రాలలో దాదాపు 10,500 మంది వాలంటీర్ల నమోదు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు పూణే, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, భువనేశ్వర్‌లోని వివిధ కేంద్రాలలో 8,000 మంది పాల్గొన్నారు. %×జవీ=%, పనాసియా బయోటెక్ స్పాన్సర్ చేసిన ట్రయల్‌లో భాగంగా టీకా లేదా ప్లేసిబోను పొందారు.ఈ ట్రయల్‌ను పూణేలోని %×జవీ=%-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌లేషనల్ వైరాలజీ అండ్ %ూ×ణూ% పరిశోధన, చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (%చీ×జు%), పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో డెంగ్యూకు వ్యతిరేకంగా యాంటీవైరల్ చికిత్స లేదా లైసెన్స్ పొందిన వ్యాక్సిన్ లేదు. ఒకటి , రెండు ట్రయల్ దశల్లో ఫలితాలు వన్-షాట్ వ్యాక్సిన్‌కు ఎటువంటి భద్రతా సమస్యలను చూపించలేదని %చీ×జు% డైరెక్టర్ డాక్టర్ మనోజ్ ముర్హేకర్ అన్నారు. మూడో దశ ట్రయల్‌లో భాగంగా టీకాలు వేయించుకున్న వారిని రెండేళ్ల పాటు పర్యవేక్షిస్తారు. ఈ టెట్రావాలెంట్ డెంగ్యూ వ్యాక్సిన్ సామర్థ్యాన్ని ఈ ట్రయల్ అంచనా వేస్తుంది అని డాక్టర్ ముర్హేకర్ వెల్లడించారు. టీకా సమర్థత, భద్రత, దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని అంచనా వేయడానికి మల్టీ-సెంటర్, డబుల్-బ్లైండ్, రాండమైజ్డ్, ప్లేసిబో-నియంత్రిత మూడో దశ ట్రయల్ గత సంవత్సరం ఆగస్టులో ప్రారంభించారు. ఈ ట్రయల్‌లో మొదట పాల్గొనేవారికి గత సంవత్సరం రోహ్‌తక్‌లోని పండిట్ భగవత్ దయాళ్ శర్మ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ+×మీూ%)లో టీకాలు వేశారు. అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (%చీ×ు%) మొదట అభివృద్ధి చేసిన టెట్రావాలెంట్ డెంగ్యూ వ్యాక్సిన్ స్ట్రెయిన్ (%ుఎ003/ుఎ%005) బ్రెజిల్‌లో క్లినికల్ ట్రయల్స్‌లో ఆశాజనకమైన ఫలితాలను చూపించిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గతంలో ఒక ప్రకటనలో



తెలిపింది. ఈ స్ట్రెయిన్‌ను స్వీకరించిన మూడు భారతీయ కంపెనీలలో ఒకటైన పనాసియా బయోటెక్ అభివృద్ధిలో అత్యంత అధునాతన దశలో ఉంది. పూర్తి స్థాయి వ్యాక్సిన్ ఫార్ములేషన్‌ను అభివృద్ధి చేయడానికి ఈ స్ట్రెయిన్‌లపై కంపెనీ విస్తృతంగా పనిచేసింది. ఈ పనికి ప్రాసెస్ పేటెంట్‌ను కలిగి ఉంది.ఇండియాలో డెంగ్యూ ప్రధాన సమస్య..
భారతదేశంలో డెంగ్యూ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా ఉంది. ఈ వ్యాధి అత్యధికంగా ఉన్న టాప్ 30 దేశాలలో మన దేశం కూడా ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రకారం, 2023 చివరి నాటికి 129 కంటే ఎక్కువ దేశాలు డెంగ్యూ వైరల్ వ్యాధిని నివేదించడంతో గత రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా డెంగ్యూ సంభవం క్రమంగా పెరుగుతోంది. భారతదేశంలో దాదాపు 75-80 శాతం ఇన్ఫెక్షన్లు లక్షణరహితంగా ఉన్నాయి, అయినప్పటికీ ఈ వ్యక్తులు ఇప్పటికీ ఏడిస్ దోమల కాటు ద్వారా ఇన్ఫెక్షన్‌ను వ్యాప్తి చేయవచ్చు. లక్షణాలు వైద్యపరంగా స్పష్టంగా కనిపించే 20-25 శాతం కేసులలో పిల్లలు ఆసుపత్రిలో చేరడం, మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంది. పెద్దవారిలో ఈ వ్యాధి డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ వంటి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఈ సంవత్సరం మార్చి వరకు దాదాపు 12,043 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 2024లో 2.3 లక్షల కేసులు, 297 మరణాలు నమోదయ్యాయి.

# కూలీలకు పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అందాలని డిమాండ్

**నమస్తే హైదరాబాద్ :** హుజూర్ నగర్ మండల పరిధిలోని శ్రీనివాస పురం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం తంగేళ్ల గోపరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని,భూమి పంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు,పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు. 1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి,శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు,కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు,ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు.ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు.మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి,ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు విమర్శించారు.వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ12.000 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

# బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన శ్రీ కామాక్షి కేర్

## డాక్టర్ తాడివలస దేవరాజు






**నమస్తే హైదరాబాద్ :** చీరాల: సోమవారం బాపట్లలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికల లో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు రెంట్ అగ్రిమెంట్ వివాదం చీరాల కోర్టులో ఉండగా భవనం యజమాని బుర్ల వెంకటరావు తన రాజకీయ, ఆర్థిక, అంగ బలంతో హాస్పిటల్ ను ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తూ దేవరాజు పై అధికారులకు పిర్యాదులు చేస్తూ మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెడుతున్నారని, హాస్పిటల్ పై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఉన్నారు. అని, కోర్టు నిర్ణయం వచ్చేంతవరకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించుటకు, ఎటువంటి ఆటంకాలు లేకుండా బుర్ల వెంకటరావు మరియు వారి బావ పమిడి భాస్కరరావు నుండి మరియు అధికారుల నుండి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల. .. ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి

## విద్యా కమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్



**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమలు చేయని మార్కాపురం జడ్ పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకువాలని పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్ ఆరోపించారు.

స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ను సోమవారం సందర్శించి రికార్డు లు పరిశీలించారు.

802 మందికి మధ్యాహ్న భోజనం వండటానికి120 కిలోల బియ్యం ఇవ్వాలని కేవలం 70 కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని తెలిపారు.గుడ్లుకూడా450 మాత్రమే ఇచ్చారని తెలిపారు

రికార్డు లు పరిశీలిస్తే 120 కిలోల బియ్యం..450 గుడ్లు ఇచ్చినట్లు రికార్డు లో రాసారనితెలిపారు.

తనముందే రికార్డు లు తారుమారు చేసిన ట్లు వెల్లడించారు.

పాఠశాల లోఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదు.

దీంతో విద్యార్థులు పాచిపట్టిన వాటర్ ట్యాంక్ నీళ్ళు తాగి వ్యాధులకు గురవుతున్నారు అని తెలిపారు.

పదవతరగతి పాసైన విద్యార్థులు నుంచి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేసింది అని తెలిపారు.

బియ్యం.గుడ్లు బయట అమ్ముకుంటూ విధ్యార్థల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఈ ప్రధానోపాధ్యాయులు పై అధికారుల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాఠశాల ను కాపాడాలన్నారు...

# అచ్చంపేట డిటి సునీత ఆకస్మిక తనిఖీలు






**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేట మండల డిప్యూటీ తాసిల్దార్ పి. సునీత అచ్చంపేట మండల వ్యాప్తంగా చౌక ధరల డిపోల్లోనీ రేషన్ దుకాణాలను ఆకస్మిక తనిఖీలు సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని రేషన్ దుకాణాలలో ప్రభుత్వ విధానాలతో సక్రమమైన పద్ధతిలో నిర్ణయించిన ధరలకే పారదర్శకంగా పేదలకు ,రేషన్ కార్డుదారులకు, లబ్ధిదారులకు, అందుబాటులో అందిస్తున్నామని అన్నారు నిన్న వార్త పేపర్ లో అచ్చంపేట మండలంలో రేషన్ తప్పుదారి అనే కథనానికి ఆమె స్పందించారు వెంటనే తనిఖీలు నిర్వహించి రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని సంతృప్తి వ్యక్తం చేశారు ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు

# కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కొమ్మాలపాటి, జీవి





**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ నియోజకవర్గంలో వినుకొండ పట్టణంలో కంటి వైద్య శిబిరం ప్రారంభించారు -పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన సొంత వియ్యంకులు వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు జీవి ఆంజనేయులు.ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పుట్టినరోజును పురస్కరించుకుని, వినుకొండ పట్టణం గంగినేని ఫంక్షన్ హాల్ లో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ మరియు శంకర్ కంటి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో కంటి శుక్లాల ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు శిబిరంలో కొమ్మలపాటి పాల్గొన్నారు సందర్భంగా జీవికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చేనేతపురిలో సమస్యల తోరణం

## - విచ్చలవిడిగా ఆక్రమణలు

## -స్పందించని రెవెన్యూ అధికారులు




**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: వేటపాలెం మండలంలోని కొణిజేటి చేనేతపురి కాలనీలో ఖాళీ స్థలాల ఆక్రమణలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కాలనీ నిర్మాణం చేపట్టిన సమయంలో మంచినీటి పైపుల నిర్మాణం కారణంగా కొన్ని కాళీ ప్లాట్స్ ఇంటి నిర్మాణం నిలిపివేశారు. కాలనీలో 14వ నెంబరు ప్లాట్ లో నివసిస్తున్న చిన్నం రాఘవ, 36వ నెంబర్ ప్లాట్ లో నివసిస్తున్న అందే గోవర్ధనలు ఖాళీ స్థలాలను ఆక్రమించి నిలదీసిన స్థానికులను పోలీస్ కేసులో పెడతామని బెదిరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గతంలో రాఘవ పడుగు పేరుతో రెండు ప్లాట్లు ఇంటి స్థలం ఆక్రమించడమే కాకుండా ప్రక్కన ఉన్న ఖాళీ స్థలమును ఇంటి నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచినీటి పైపులు కారణంగా ఖాళీగా వదిలిన ఆరు సెంట్లు ఖాళీ స్థలాన్ని ఆక్రమించిన విషయమై పలుమార్లు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

# మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో వైసీపీ నాయకుల నిరసన..



**నమస్తే హైదరాబాద్ :** రోడ్డు విస్తరణలో భాగంగా పెద్దారవీడు మండలం హనుమాన్ జంక్షన్ కుంట సర్కిల్లో రోడ్డు పై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహాన్ని పక్కకు తొలగించడానికి నిరసనగా వైసీపీ నేతల ఆందోళన...

వైయస్సార్ విగ్రహాన్ని యధాస్థానంలో ఉంచాలని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ కు వినతి పత్రం అందజేసిన వైసీపీ నేతలు...

# ఘనంగా కార్డ్స్ సంస్థ అధినేత

## రెవ.డా.పుల్లగూర రంజన్ బాబు 79వ జయంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,వెల్దుర్తి మండలం,మండాది గ్రామంలో దళిత వాడలో బాలబాట ఆర్ సి ఓపేరుపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి దళితుల విద్య కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు అని బాలబాటల ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు

కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత దళితుల రాజ్యాధికారం కోసం నిరంతరం శ్రమించిన శ్రామికుడు అన్ని రంగాలలో దళితులు ఎదగాలని కృషిచేసిన సామాజిక శాస్త్రవేత్త బాలల కోసం దేశమంతట బాలబాటలు ఏర్పరచిన దార్శనికుడు డాక్టర్ రంజన్ బాబు అని బాలబాటల ద్వారా ఆయన అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మొదటగా రంజాన్ బాబు జయంతి సందర్భంగా ప్రార్థనలు చేసి బర్తడే కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గురజాల డివిజన్ బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్ డిఓలతో,చిన్నారులతో కలిసి బాలబాట గేయాలు ఆలపించి,బాలబాట ప్రతిజ్ఞ నినాదం చేయించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న డివోలకు చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోమండాది గ్రామ ఎంపీటీసీ పేరుపోగు కాంతారావు, ఎమ్మార్పీఎస్ వెల్దుర్తి మండల అధ్యక్షులు తాళ్లూరి యాకోబు,గ్రామ పెద్దలు తాళ్లూరి దాసు డి ఓ లు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రా ప్యారిస్ అందాలు తిలకించేలా బోటు షికార్.

ఆంధ్రా ప్యారిస్ అంటే అందరికి ఠక్కున గుర్తొచ్చేది తెనాలే%%ప్యారిస్ లో లాగా ఇక్కడ కూడా మూడు పంట కాలువలు తెనాలి పట్టణం గుండా వెలుతుంటాయి. ఈ పంట కాలవల్లో పర్యాటక రంగ అభివృద్ధిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక ద్రుష్టి సారించారు. అత్యంత్య పొడవైన కాలువల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోట్లు తిప్పాలన్న ఆలోచన ఎప్పుడి నుండో ఉంది. అయితే అది కార్యారూపం దాల్చటం లేదు. ఈ క్రమంలోనే మంత్రి నాదెండ్ల పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా బోటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిజాంపట్నం కాలువలో బోట్లు నడిపేందుకు అనుకూలంగా ఉందని పర్యాటక శాఖాధికారులు, ఇరిగేషన్ శాఖాధికారులు నిర్ణయించారు. వైకుంఠపురం నుండి వివిస్సార్ కాలేజ్ వరకూ బోటింగ్ కు అనుకూలంగా ఉందని తేల్చారు. కాలువకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం కూడా పూర్తయింది. ఈ నేపథ్యంలోనే వైకుంఠపురం వెంకటేశ్వరాలయం నుండి కాలేజ్ వరకూ రెండు రకాల బోట్లు నడిపించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం రోజు పర్యాటక శాఖాధికారులు బోట్లతో ట్రయల్ రన్ సైతం నిర్వహించారు. ఎక్కడ బోట్ల నిలిపి ఉంచాలి, ఏ ఏ ప్రాంతాల్లో ప్రయాణీకులు ఎక్కించుకోవాలని అన్న అంశాలతో పాటు కాలువ లోతు ఎంత, బోటు ప్రయాణంలో ఇతర సమస్యలు ఏమైనా ఉత్పన్నం అవుతున్నాయా అన్న అంశాలను ఈ ట్రయల్ రన్ లో పరిశీలించారు.

ఇరిగేషన్, టూరిజం శాఖాధికారులు త్వరలోనే మంత్రి నాదెండ్లకు నివేదిక ఇవ్వనున్నారు. అనంతరం బోటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తారు. తెనాలిలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నాదెండ్ల చెప్పారు. కాలువల్లో బోటింగ్ తో పాటు మున్సిఫల్ భవనం వద్ద స్కైవాక్ బిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు మిని ట్యాంక్ బండ్ కూడా సిద్ధమవుతోంది.

# సినిమా



## ఒకప్పుడు మిస్ హైదరాబాద్ టైటిల్ విన్నర్.. ఇప్పుడు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్..

పై ఫొటోలో ఉన్న అమ్మాయిని గుర్తు పట్టారా? ఆమె ఇప్పుడు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. హైదరాబాద్ లో నే పుట్టి పెరిగింది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు చేస్తూ తెలుగు నాట మంచి గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇప్పటివరకు సుమారు పదికి పైగా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ కొన్నింటిలో హీరోయిన్ గానూ, మరికొన్నింటిలో సెకెండ్ లీడ్ గానూ ఆకట్టుకుంది. అయితే చాలా మంది లాగే సినిమాల్లోకి రాకముందు ఈ అందాల తార కూడా పలు టీవీ షోస్ లో పాల్గొంది. యాంకర్ గానూ సత్తా చాటింది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రలు పోషించింది. అయితే 2018లో ప్రతిష్ఠాత్మక మిస్ హైదరాబాద్ టైటిల్ గెల్చుకుందీ అందాల తార. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో జెట్ స్పీడ్ లో దూసుకుపోతోన్న ఈ ముద్దుగుమ్మను ఎవరో గుర్తు పట్టారా? తన మరెవరో కాదు గౌరి ప్రియ.గౌరి ప్రియ చిన్నప్పటి నుంచి కల్చరల్ యాక్టివిటీస్ పై బాగా ఇంట్రెస్ట్ గా ఉండేది. స్కూల్, కాలేజీ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. అలా బోల్ బేబీ బోల్ ప్రోగ్రాంలో రెండవ సీజన్ లో రెండవ స్థానంలో, మూడవ సీజన్ లో మొదటి స్థానంలో నిలిచిందీ అందాల తార. ఆ తర్వాత ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ నిర్వహించిన యూత్ సింగింగ్ కాంపిటీషన్ లో విజేతగా నిలిచింది. కొంతకాలం జెమినీ టీవీలో యాంకర్ గా పని చేసింది కూడా. అలాగే నిర్మలా కాన్వెంట్, మనలో ఒకడు, ఫిదా సినిమాల్లో చిన్న పాత్రల్లో నటించింది. అయితే 2018లో మిస్ హైదరాబాద్ టైటిల్ గెలిచిన తర్వాత ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తాయి.





## రోజూ ఈ 3 సూపర్ ఫ్రూట్స్ తింటే.. రోగాలు పరార్..!

ఇంటర్నెట్: శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షించడానికి, వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడానికి, బలమైన రోగనిరోధక వ్యవస్థ చాలా ముఖ్యం. ఇది మన శరీరానికి ఒక కవచంలా పనిచేస్తుంది. ఇది సూక్ష్మక్రిములు మనకు హాని కలిగించకుండా నిరోధిస్తుంది. ఇన్ఫెక్షన్ విషయంలో శరీరం వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి, మనం విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో మీకు సహాయపడే అటువంటి మూడు పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.నారింజ పండ్లు

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరం. శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇందులో %దీ1, దీ%9, పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటాయి. అందువల్ల, నారింజ పండ్లు తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

బ్లూబెర్రీస్జిబ్లూబెర్రీస్ విటమిన్ సి కి గొప్ప మూలం. అలాగే ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. రోగనిరోధక పనితీరును పెంచుతాయి. బ్లూబెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది వృద్ధాప్యాన్ని కూడా నెమ్మదిస్తుంది.కివి

కివి విటమిన్ సి కి మంచి మూలం. ఇందులో విటమిన్ కె, ఇ, ఫోలేట్ కూడా ఉంటాయి. కాబట్టి కివి మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడుతుంది.



## టీ ప్రియులు జాగ్రత్త..

ఇంటర్నెట్: ప్రపంచంలో అత్యధికంగా వినియోగించే పానీయం టీ. లక్షలాది మంది తమ రోజును టీతో ప్రారంభిస్తారు. కానీ, చాలా మందికి టీని ఎన్ని నిమిషాలు మరిగించాలో తెలియదు. అయితే, టీని ఎంతసేపు మరిగించాలి? ఎక్కువసేపు మరిగిస్తే ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, టీని 3 నుండి 5 నిమిషాలు మరిగించడం ఆరోగ్యానికి ఉత్తమం. ఈ సమయంలో టీ ఆకుల నుండి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు, రుచులు, కెఫిన్ విడుదలవుతాయి. ఇది టీని రుచికరంగా, ఆరోగ్యంగా చేస్తుంది. అది మిల్క్ టీ అయినా లేదా బ్లాక్ టీ అయినా, రెండింటినీ సమతుల్యంగా మరిగించాలి, తద్వారా రుచి చెడిపోదు లేదా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉండదు. టీ తయారుచేసేటప్పుడు, మొదట నీటిని మరిగించి దానికి టీ పొడి జోడించండి. మీడియం మంట మీద 2-3 నిమిషాలు మరిగించండి. తరువాత రుచికి అనుగుణంగా పాలు, చక్కెర జోడించండి. దీని తర్వాత, 1-2 నిమిషాలు మరిగించి వెంటనే వడకట్టండి. టీని స్టవ్ మీద ఉంచి ఎక్కువసేపు మరిగించడం వల్ల రుచి చెడిపోతుంది అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం, టీలో ఉండే టానిన్, కెఫిన్, యాంటీఆక్సిడెంట్లు వంటి మూలకాలు సమతుల్య సమయం పాటు మరిగిస్తే ప్రభావవంతంగా ఉంటుంది. అలా కాకుండా టీని ఎక్కువసేపు లేదా చాలా తక్కువసేపు ఉడకబెట్టినట్లయితే దాని రుచి, నాణ్యత, ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. మీరు టీని త్వరగా తయారు చేసి తాగితే అంటే, కేవలం 1-2 నిమిషాలు మరిగించినట్లయితే టీ ఆకులలో ఉండే పోషకాలు పూర్తిగా కరిగిపోలేవు. దీని వల్ల మీరు నిజమైన టీ రుచిని పొందలేరు లేదా మీకు ఆరోగ్య ప్రయోజనాలు లభించవు.

మీరు టీని ఎక్కువసేపు, అంటే 10 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు మరిగిస్తే, దానిలోని టానిన్ పరిమాణం పెరుగుతుంది. ఇది టీని చేదుగా చేస్తుంది. అలాంటి టీ తాగడం వల్ల కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. అధికంగా మరిగించిన టీలో కెఫిన్ కూడా పెరుగుతుంది. ఇది తలనొప్పి, భయము, నిద్రలేమి వంటి సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఎక్కువసేపు టీని మరిగించడం మానుకోవాలి.

## 1 సిక్సర్లు, 23 ఫోర్లు, 283 పరుగులతో రికార్డ్ మ్యాచ్.

హరారేలో జరిగిన టీ20 ట్రై-సిరీస్‌లోని మొదటి టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. దక్షిణాఫ్రికా జింబాబ్వేను 5 వికెట్ల తేడాతో ఓడించింది. మొదటి మ్యాచ్‌లో మొత్తం 283 పరుగులు నమోదయ్యాయి. ఇందులో 11 సిక్సర్లు, 23 ఫోర్లు ఉన్నాయి. కానీ, ఈ మ్యాచ్‌లో హీరో డెవాల్డ్ బ్రెవిస్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతను తుఫాన్ బ్యాటింగ్‌తో 25 బంతుల ముందుగానే దక్షిణాఫ్రికాను గెలిపించాడు. డెవాల్డ్ బ్రెవిస్ 17 బంతుల్లో 41 పరుగులతో దుమ్మురేపాడు. ఇందులో అతను 5 సిక్సర్లు, 1 ఫోర్ కొట్టాడు. కాగా, క్రికెట్ ప్రపంచంలో 'బేబీ ఏబీడీ'గా పేరుగాంచిన యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్, తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో తొలి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సొంతం చేసుకుని సంచలనం సృష్టించాడు.మ్యాచ్ పరిస్థితి.. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 38 బంతుల్లో 54 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. సౌత్ ఆఫ్రికా బౌలర్లలో జార్జ్ లిండే 3 ఓవర్లలో కేవలం 10 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి అద్భుతమైన ప్రదర్శన చేశాడు. లుంగీ ఎన్ గిడి, నాంద్రే బర్గర్, న్కాబాయోమ్జి పీటర్ తలో వికెట్ తీశారు.

142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌత్ ఆఫ్రికాకు ఆరంభం అంత బాగా లేదు. 38 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ ల్హువాన్-డ్రే ప్రిటోరియస్ డకౌట్ కాగా, రీజా హెండ్రిక్స్ (11), కెప్టెన్ రస్సీ వాన్ డెర్ డస్సెన్ (16) కూడా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు.

బ్రెవిస్ మెరుపు ఇన్నింగ్స్..

ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ (%ణవఝశ్రీస దీతీవజఱం%) తనదైన శైలిలో బ్యాట్ ఝుళిపించాడు. కేవలం 17 బంతుల్లోనే 1 ఫోర్, 5 భారీ సిక్సర్లతో 41 పరుగులు చేసి మ్యాచ్‌ను సౌత్ ఆఫ్రికా వైపు మలుపు తిప్పాడు. రూబిన్ హెర్మాన్ (37 బంతుల్లో 45 పరుగులు)తో కలిసి నాలుగో వికెట్‌కు 72 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ముఖ్యంగా, స్పిన్నర్ ర్యాన్ బర్ల్ వేసిన ఒక ఓవర్‌లో బ్రెవిస్ మూడు వరుస సిక్సర్లు సహా 25 పరుగులు రాబట్టి జింబాబ్వే బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు.

బ్రెవిస్ అవుటయ్యే సమయానికి సౌత్ ఆఫ్రికా విజయం దాదాపు ఖాయమైంది. చివరికి, 15.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

తొలి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'..

తన మెరుపు ఇన్నింగ్స్‌తో మ్యాచ్ గెలిపించిన డెవాల్డ్ బ్రెవిస్‌కు అంతర్జాతీయ క్రికెట్‌లో తొలిసారిగా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ సందర్భంగా బ్రెవిస్ మాట్లాడుతూ, తన దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవమని, దేవుడు తనకిచ్చిన ప్రతిభతోనే తాను బౌండరీలను సులభంగా ఛేదించగలుగుతున్నానని పేర్కొన్నాడు. లక్ష్యం పెద్దది కానందున, తన సహజ సిద్ధమైన ఆటను ఆడటంపైనే దృష్టి సారించానని తెలిపాడు.

గత 12 నెలలుగా దేశవాళీ క్రికెట్‌లోనూ, ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున కూడా బ్రెవిస్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా తన పవర్ హిట్టింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించి, సౌత్ ఆఫ్రికా క్రికెట్‌కు ఒక నూతన ఆశను నింపాడు. భవిష్యత్తులో బ్రెవిస్ సౌత్ ఆఫ్రికా క్రికెట్‌లో ఒక స్టార్‌గా ఎదుగుతాడని ఆశిద్దాం.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..